# వికాస్ పాఠశాలలో ఘనంగా వింటర్ డే వేడుకలు



**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో తొర్రూర్ ప్రతినిధి (సాంబ పస్తం) డిసెంబర్ 19:** తొర్రూర్ డివిజన్ కేంద్రంలోని వికాస్ పాఠశాలలో శుక్రవారం వింటర్ డే కార్యక్రమాన్ని విద్యార్థులు, ఉపాధ్యాయులు అదుతేంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో విద్యార్థులు చలికాలపు దుస్తులను ధరించి స్నో మాన్, పోలార్ బియర్, స్నో క్రిస్టల్ లతో కార్నివాల్ నిర్వహించారు.రకరకాల ఆక ృతులను ప్రదర్శిస్తూ విద్యార్థులకు ఉపాధ్యాయులు చలికాలంలో తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి, అలాగే వచ్చే వ్యాధులు వాటికి సంబంధించిన చిన్న చిన్న రెమెడీస్ పై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ తాళ్లపల్లి రమేష్ మాట్లాడుతూ కాలానుగుణంగా వచ్చే వాతావరణ మార్పులను తట్టుకొని విద్యార్థులు ఎదగడం కోసం అలాగే విద్యార్థులకు వాతావరణంలో వచ్చే మార్పులని అవగాహన కల్పించడం కోసం వింటర్ డే ఆక్టివిటీని చేయడం జరిగిందని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో డైరెక్టర్ కె.వి. రెడ్డి, ప్రిన్సిపల్స్ వేణుమాధవ్, నాగరాజు, వైస్ ప్రిన్సిపల్ రాజు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# వినాయక ఫ్రెండ్స్ ఆధ్వర్యంలో దుప్పట్లు,నోట్ బుక్స్ ల పంపిణి




**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో తొర్రూర్ ప్రతినిధి (సాంబ పస్తం) డిసెంబర్ 19:** లయన్స్ క్లబ్ ఆప్ తొర్రూరు వినాయక ఫ్రెండ్స్ ఆధ్వర్యంలో శుక్రవారం అధ్యక్షులు తల్లాడి హీరాదర్ అధ్యక్షతన లయన్స్ సభ్యులైన పారుపల్లి శ్రావణ్ కుమార్ మరియు మార్గం హరిప్రసాద్ జన్మదినోత్సవం సందర్భంగా స్థానిక వందేమాతరం ఫౌండేషన్ లోని విద్యార్థినీ, విద్యార్థులకు దుప్పట్లు,లయన్ రమణారెడ్డి సహకారంతో నోట్ బుక్స్ లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మార్గం హరి ప్రసాద్, శ్రావణ్ కుమార్ లు మాట్లాడుతూ పుట్టినరోజు సందర్భంగా ఫౌండేషన్ లోని పిల్లలకు ఇలాంటి సేవలు చేసే భాగ్యం కలిగినందుకు చాలా సంతోషంగా ఉందన్నారు.ప్రతి ఒక్కరూ పేద విద్యార్థులకు అండగా నిలిచి చేయూతనందించాలన్నారు. లయన్స్ క్లబ్ వినాయక ఫ్రెండ్స్ చార్టెడ్ ప్రెసిడెంట్ కందగట్ల సోమశేఖర్, పూర్వ అధ్యక్షులు పద్మం యాదగిరి, ఉపాధ్యక్షులు బుదారపు శ్రీనివాస్, కోశాధికారి బిజ్జాల సోమయ్య, లయన్స్ సభ్యులు ఆడెపు స్వామి, శ్రీనివాసా చారి, బైరి సతీష్, వెంకట మల్లయ్య, ఫౌండేషన్ ఇంచార్జ్ ప్రవీణ్ కుమార్, విద్యార్థినీ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

**అపరిచితులతో పరిచయాలకు దూరంగా ఉండాలి**

**సైబర్ మోసం అని గుర్తిస్తే వెంటనే 1930 కు కాల్ చేసి ఫిర్యాదు నమోదు చేయాలి: జిల్లా ఎస్పీ డా. శబరీష్**



**తొలి అక్షరం/మహబూబాబాద్ బ్యూరో డిసెంబర్ 19:** సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్పీ వైద్యులు శబరిష్ సూచించారు. శుక్రవారం జిల్లా కేంద్రంలో సైబర్ నేరాల నుండి ప్రజలకు విముక్తి కల్పించాలని పోలీసు శాఖ చేస్తున్న విస్తృత ప్రయత్నంలో భాగంగా, సైబర్ నేరాల గురించి ప్రజలకు అవగాన కల్పించే వివిధ రకాల ఆన్లైన్ మోసాలను సూచించే పోస్టర్లను జిల్లా ఎస్పీ డా. శబరీష్ ఆవిష్కరించారు. ఎస్పీ మాట్లాడుతూ ఆకర్షణీయమైన ప్రకటనలు, తక్కువ పెట్టుబడితో అధిక లాభాలు వస్తాయని నమ్మిస్తూ సైబర్ నేరగాళ్లు వివిధ రకాల మోసాలను పాల్పడుతున్నారని అన్నారు. సైబర్ మోసాల పట్ల అవగాహన కలిగి అప్రమత్తంగా ఉండాలన్నారు. డిజిటల్ అరెస్ట్ పేరుతో జరుగుతున్న మోసాలపట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ఏ పోలీసు అధికారి కూడా నేరుగా వీడియో కాల్స్ చేయరాని, అసలు డిజిటల్ అరెస్ట్ అనేది లేదు అని గుర్తించాలని అన్నారు. నకిలీ ఆన్‌లైన్ ట్రేడింగ్ యాప్లను, వెబ్‌సైట్లు రూపొందించి, తక్కువ పెట్టుబడితో అధిక లాభాలు వస్తాయని చెప్పుతూ వాట్సాప్, టెలిగ్రామ్, ఫేస్‌బుక్ ద్వారా లింకులు పంపి మోసపూరిత వాగ్దానాలతో ఆన్లైన్ మోసాలకు పాల్పడుతున్నారు అన్నారు.సైబర్ నేరస్తులు పన్నిన మోసపూరిత ఆఫర్లను ప్రజలు ఎట్టి పరిస్థితుల్లోనూ నమ్మవద్దని,అనుమానాస్పద కాల్స్ లేదా లింకులు ఎదురైతే వెంటనే సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్ నంబర్ 1930కు కాల్ చేయాలని లేదా www.cybercrime.gov.in వెబ్‌సైట్‌లో ఫిర్యాదు నమోదు చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో డిఎస్పీలు తిరుపతి రావు, క ృష? కిషోర్, గంద్రతి మోహన్, శ్రీనివాస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఆలిండియా బిసి ప్రజా వెలేర్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షునిగా శ్రీనివాసరావు



**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో తొర్రూర్ ప్రతినిధి (సాంబ పస్తం) డిసెంబర్ 19:** ఆలిండియా బిసి ప్రజా వెలేర్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షునిగా తొర్రూరు కు చెందిన పాలిశెట్టి శ్రీనివాసరావు నియమితులయ్యారు.ఈ మేరకు సంఘ జాతీయ అధ్యక్షుడు గూడూరి వెంకటేశ్వరరావు ఉత్తర్వులు జారీ చేశారు.ఈయన గతంలో రాష్ట్ర హ్యూమన్ రైట్స్ ఫర్ సోషల్ సర్వీస్ జిల్లా అధ్యక్షునిగా పనిచేశారు.ఆటో యూనియన్,సాంస్క ృతిక విభాగాల్లో బాధ్యతలు నిర్వర్తించారు.గత కొంతకాలంగా బీసీలకు దక్కాల్సిన హక్కులు, రిజర్వేషన్లపై జరుగుతున్న పోరాటాల్లో చురుగ్గా పాల్గొంటున్నారు. బీసీ సమాజాన్ని చైతన్య పరిచేందుకు ఉత్సాహంగా పనిచేస్తున్న శ్రీనివాసరావును గుర్తించిన బీసీ ప్రజా వెలేర్ అసోసియేషన్ ఆయనకు రాష్ట్ర నిర్మాణ బాధ్యతలను అప్పగిస్తూ నిర?యం తీసుకుంది.ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ.... ఈ పదవి బీసీ సమాజ సంక్షేమం కోసం అంకితం చేస్తున్నానని, బీసీల సమస్యలపై చిత్తశుద్ధితో క ృషి చేస్తానని తెలిపారు. పదవి రావడానికి క ృషి చేసిన జాతీయ, రాష్ట్ర నాయకులకు క ృతజ్ఞతలు తెలిపారు.

# బాలవికాస ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు







**తొలి అక్షరం/దంతాలపల్లి డిసెంబర్ 19:** ఈరోజు దంతాలపల్లి మండల కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర గార్డెన్‌లో బాలవికాస వారి ఆధ్వర్యంలో మహిళా మహాసభతో పాటు వికాస పిల్లల జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్, డోర్నకల్ శాసనసభ్యులు డాక్టర్ రాంచంద్రు నాయక్ గారు హాజరై, పిల్లలతో కలిసి కేక్ కటింగ్ చేయించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మహిళలకు క్యాన్సర్‌పై అవగాహన కల్పిస్తూ, ముందస్తు జాగ్రత్తలు మరియు ఆరోగ్య పరీక్షల ప్రాముఖ్యతను వివరించారు. ఈ కార్యక్రమంలో AMC వైస్ చైర్మన్ మరియు దంతాలపల్లి మండల అధ్యక్షులు గుగులోత్ భట్టు నాయక్ గారు, జిల్లా నాయకులు, మండల నాయకులు, యువజన నాయకులు, మండలంలోని కాంగ్రెస్ పార్టీ నూతనంగా ఎన్నికైన సర్పంచ్‌లు, గ్రామ పార్టీ అధ్యక్షులు, బాలవికాస సభ్యులు, మహిళలు తదితరులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# అభివృద్ధికి నోచుకోని రామన్నపేట ప్రభుత్వ హాస్పిటల్

- నకిరేకల్‌కు వంద పడకలు తీసుకుపోయింది ఎవరు?
- రామన్నపేట ప్రాంత బిడ్డలైతే మీకు 100 పడకల బాధ తెలుసు
- మా రామన్నపేట నియోజకవర్గం మాకు కావాలి





**తొలి అక్షరం/రామన్నపేట డిసెంబర్ 19:** రామన్నపేట ఏరియా హాస్పిటల్ వంద పడకలు ఏర్పాటు చేయాలి గత ప్రభుత్వం శంకుస్థాపన చేసి వెళ్లారు ఇప్పటివరకు దాని పూర్తి చేయలేదు . ఇప్పుడున్న ప్రభుత్వమైనదని పట్టించుకోవాలి సరైన వైద్యం లేక రోగులు గర్భిణీ స్త్రీలు ఇబ్బంది పడుతున్నారు ప్రవేటుకు వ్యవస్థకు వెళ్ళమని చెప్తున్నా వైద్యులు సరైన పరికరాలు లేనందువలన చాలా ఇబ్బంది పడుతున్నారు ఇప్పుడున్న ప్రభుత్వం పట్టించుకోవాలి మండల అధ్యక్షుడు బి.ఎస్.పి నకరే కంటి నరేష్ కోరుతున్నారు

# పల్లివాడ గ్రామ సర్పంచ్ కంభంపాటి శ్రీనివాసు గౌడ్ నీ సన్మానించిన కప్పల రవికుమార్ గౌడ్ (పరిటాల)సర్దార్ సర్వాయి పాపన్న గీత కార్మిక సంఘం యాదాద్రి జిల్లా అధ్యక్షులు



**తొలి అక్షరం/రామన్నపేట డిసెంబర్ 19:** ఇటీవల నూతనంగా పల్లివాడ సర్పంచ్గా ఎన్నికైన కంభంపాటి శ్రీనివాసులు గౌడ్ ని సన్మానించిన జిల్లా కమిటీ సభ్యుల తరపున కప్పల రవికుమార్ గౌడ్ సర్దార్ సర్వాయి పాపన్న గీత కార్మిక సంఘం యాదాద్రి జిల్లా అధ్యక్షులు సన్మాన కార్యక్రమం నిర్వహించినారు ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు గంగాపురం యాదయ్య గౌడ్ బాలగోని నరసింహ గౌడ్ మల్లయ్య గౌడ్ బాలగోని గణేష్ గౌడ్ భావండ్ల పెల్లి బాలరాజు గౌడ్ గంగాపురం గౌడ్ గంగాపురం వెంకటయ్య గౌడ్ చెరుకు శివరాజు గౌడ్ పల్లె మల్లేష్ గౌడ్ గొపగోని ధర్మరాజు గౌడ్ తదితరులు పాల్గొన్నారు

# డిగ్రీ కళాశాలలో క్యాన్సర్ నివారణపై అవగాహన



**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో తొర్రూర్ ప్రతినిధి (సాంబ పస్తం) డిసెంబర్ 19:** తొర్రూరు డివిజన్ కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శుక్రవారం క్యాన్సర్ వ్యాధి నివారణపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థిని విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ బి.రాములు మాట్లాడుతూ క్యాన్సర్ వ్యాధి రాకుండా జాగ్రత్తగా ఉండాలని, ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ శాంతి కుమార్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు డాక్టర్ సుజాత, డాక్టర్ వాల్యా నాయక్, టిఎస్ కెసి కోఆర్డినేటర్ డాక్టర్ సునీల్ అధ్యాపకులు,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# దశదిన కార్యక్రమంలో పాల్గొన్న భూపతి శ్రీనివాస్ అక్షరం చీఫ్ ఎడిటర్



**తొలి అక్షరం/రామన్నపేట డిసెంబర్ 19:** రామన్నపేట మండలం వెల్లంకి గ్రామనికి చెందిన డాక్టర్ నకిరేకంటి అశోక్ కుమార్ అక్షరం రచయిత తల్లి ఎర్రోళ్ల నర్సమ్మ ఇటీవల మరణించినది విషయం తెలుసుకున్న ప్రజా అక్షరం చీప్ ఎడిటర్ భూపతి శ్రీనివాస్ డాక్టర్ అశోక్ కుమార్ ని పరామర్శించి ఎర్రోళ్ల నరసమ్మ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు ఈ కార్యక్రమంలో రామన్నపేట రిపోర్టర్ నోముల శంకర్ సంగిశెట్టి పాండు వివిధ మండలాల రిపోర్టర్లు పాల్గొన్నారు

# వార్డు అభివృద్ధికి కృషి చేస్తా...



**తొలి అక్షరం/రామన్నపేట డిసెంబర్ 19:** రామన్నపేట గ్రామపంచాయతీలో కొమ్ము రామస్వామి 13 వ వార్డు సభ్యుని గా భారీ మెజారిటీ తో గెలిపించిన వార్డు సభ్యుల కు పేరు పేరు నా ధన్యవాదాలు తెలియజేస్తూ ప్రజలకు అందుబాటులో ఉంటూ వార్డు లో ఉన్నటువంటి సమస్యలను పరిష్కరిస్తూ వార్డు అభివ ృద్ధికి శక్తి వంచన లేకుండా క ృషి చేస్తానని తెలియజేస్తున్నాను, ఏ సమస్యలు ఉన్న తన ద ృష్టి కి తీసుకురావాలని వార్డు సభ్యులకు తెలియజేశారు.

# ఆగ్రహం వ్యక్తం చేసిన జిల్లా కలెక్టర్ హనుమంతరావు



**తొలి అక్షరం/రామన్నపేట డిసెంబర్ 19:** యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండలం తుమ్మల గూడెం గ్రామంలో ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని తనికీ చేసిన జిల్లా కలెక్టర్ ఎందుకు ఇంత ఆలస్యం చేశారు . ఇప్పటికే పూర్తి చేయాలి కదా అన్నారు.ఇప్పటి వరకు కొనుగోలు చేసినంత వరకు టాబ్ ఎంట్రీ పూర్తి చేశారా. రైతుల అకౌంట్ లలో డబ్బులు జమ అయ్యాయా అని అడిగి తెలుసుకున్నారు.



